సక్కు బాయిూ అంత్యక్రియలకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

నవతెలంగాణ- రాజాపూర్



రాజాపూర్ మండలంలోని కల్లేపల్లి గ్రామానికి చెందిన కట్టిక సక్కు బాయిూ అనారోగ్యంతో మరణించింది. అ విషయాన్ని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తెలుసుకున్నారు. సక్కు బాయికి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సంతాపం తెలిపి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయన్ని కాంగ్రెస్ నాయకుల ద్వారా అందించారు.కార్యక్రమంలో రాజపూర్ మండల కాంగ్రెస్ నాయకులు ,భరత్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుమ్మరి శేఖర్, గ్రామపెద్దలు చిన్న శ్రీశైలం యాదవ్, మంజ్యా నాయక్, వెంకట్ రెడ్డి రాజాపూర్ మండల గ్రామ సభ్యులు గడ్డం రమేష్, చెన్నయ్య , చిన్న మల్లయ్య,కావలి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
శుక్రవారం | ఫిబ్రవరి 16, 2024 | www.navatelangana.com

నేడు గ్రామీణ బందును జయప్రదం చేయండి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ -మహబూబ్ నగర్

బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలపై శుక్రవారం కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాలు తలపెట్టిన కార్మిక సమ్మె, గ్రామీణ బందును జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఉద్యోగ, కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలు, మతోన్మాద రాజకీయాలను, వ్యతిరేకిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాల వేదిక సంయుక్తంగా దేశవ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చాయని అన్నారు. ఈ చట్టాలపై గతంలో దేశంలో ప్రజా సంఘాలు కలిసి పెద్ద ఎత్తున చలికి వణుకుతూ ఢిల్లీలో ఒక సంవత్సరం పాటు పోరాటం చేస్తే ఆ హామీలు హామీలుగానే మిగిలాయన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన బీజేపీ ప్రభుత్వం హామీని అమలు చేయలేదన్నారు.16న జిల్లాలో జరిగే కార్మిక సమ్మె గ్రామీణ బందును జిల్లాలోని కార్మికులు, రైతులు, ఈ బంద్ లో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

రాజయ్యకు ఘన సన్మానం



నవతెలంగాణ-జడ్చర్ల

సీఐటీయూ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆకుల వెంకటేష్ ఆధ్వర్యంలో జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ రాజయ్యకు సన్మానించారు. 16న జరగబోయే దేశవ్యాప్త గ్రామీణ భారత్ బంద్ ను విజయవంతం చేయాలన్నారు. కార్మికులు నష్టపరిచే విధంగా పిఎఫ్, ఈఎస్ఐ,ప్రసూతి చట్టం గ్రాట్యూటీ చట్టం, అమలు కాకుండా నిర్వీర్యం చేస్తున్నారన్నారు.ధరల పెరుగుదల వలన చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న మా యొక్క కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కుటుంబ వ్యయం భారమైతుందన్నారు.ఈకార్యక్రమంలో పట్టణ మున్సిపల్ యూనియన్ కమిటీ కోశాధికారి, ఆర్గనైజింగ్ కార్యదర్శి, ఎస్ విజయ్ కుమార్ కృష్ణ ఉపాధ్యక్షులు, అలివేలు అంజమ్మ అరుణ్ కుమార్, ఫిట్టర్ యాదయ్య ఎలక్ట్రీషన్ ఎండి కరీం, వాటర్ మెన్ వెంకటయ్య, విద్యాసాగర్, పాల్గొన్నారు,

జడ్పీ సీఈఓ కు ఘన సన్మానం



నవతెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్‌నగర్ జెడ్పి సీఈవోగా బాధ్యతలు స్వీకరించిన రాఘవేంద్రరావు కు స్కూల్ సీపర్ల సంఘం నాయకులు సన్మానం చేశారు. శుక్రవారం వారి చాంబర్లు కలసి శుభాకాంక్షలు తెలిపి సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా స్కూల్ స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్షులు చెంద్రాయుడు కార్యదర్శి బాల నాగయ్య జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు నర్సింహులు వెంకటేష్ నంసింహులు గౌడ్ .మాట్లాడుతూ స్కూల్ స్వీపర్ల సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని సీఈఓ దృష్టికి తీసు వెళ్లారన్నారు. ఈ సందర్భంగా సీఈఓ గారు మాట్లాడుతూ స్కూల్స్ చాలా సంవత్సరాల నుండి వెట్టిచాకిరి చేస్తున్నారని వీరి సమస్య పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలన్నారు.జెడ్పీసీఈఓ పరిధిలో ఉన్న సమస్యలు అన్నిటిని పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.

విద్యార్థులకు అభినంధనలు



నవతెలంగాణ - జడ్చర్ల

మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ విద్యార్థులకు కరాటేలో బ్లాక్ బెల్ట్ బ్లాక్ బెల్ట్ అందజేసి అభినందించిన సినీ హీరో సుమన్ తల్వార్ హైదరాబాద్ ఫిలింనగర్ లో బుధవారం మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ విద్యార్థులకు పద్మ నవీన్ యామిని లకు సినీ హీరో సుమన్ తల్వార్ బ్లాక్ బెల్ట్ మరియు సర్టిఫికెట్ అందజేసి అభినందించారు. ముఖ్య అతిథి సినీ హీరో సుమన్ తల్వార్ మాట్లాడుతూ బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులు నిరంతరం సాధన చేస్తూ కరాటే లో శిక్షణ ఇవ్వాలని సూచించారు. భవిష్యత్తులో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తూ తెలంగాణ రాష్ట్రానికి గుర్తింపు తీసుకురావాలన్నారు . ఈ కార్యక్రమంలో మాస్టర్ కేశవ కరాటే అకాడమీ ఫౌండర్ అండ్ డైరెక్టర్ కేశవ్ గౌడ్ ,సాయియాదవ్, శివకుమార్ యాదవ్ పాల్గొన్నారు.

ముగిసిన ఇంటర్ సైన్స్ ప్రయోగ పరీక్షలు

నవ తెలంగాణ మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా ఇంటర్ సైన్స్ ప్రయోగ పరీక్షలు ముగిసినట్లు జిల్లా ఇంటర్ విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గత 15 రోజులుగా వివిధ కళాశాలల్లో నిర్వహించబడిన జనరల్, ఒకేషనల్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని పలు జూనియర్ కళాశాలలో ప్రయోగ పరీక్షా కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్ బోర్డు నిబంధనల మేరకు నిర్వహించిన పరీక్షల పర్యవేక్షణకు ద్విసభ్య డీఈసీ బృందం, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు పర్యవేక్షించాయన్నారు. జనరల్ 38 కేంద్రాల్లో, ఒకేషనల్ 15 కేంద్రాల్లో పరీక్షల నిర్వహణ పూర్తయిందని, ఆయా కళాశాలల సిబ్బంది విద్యార్థులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేశారని తెలిపారు. పోస్ట్-ఎగ్జామినేషన్ ప్రక్రియల్లో భాగంగా పరీక్షల ఛీఫ్ సూపరింటెండెంట్లు సంబంధించిన సమాధాన పత్రాలను ఇంటర్ బోర్డుకు పంపించారని తెలిపారు. మిగిలిన రిపోర్టులు డీఐఈఓ కార్యాలయంలో సమర్పించారని తెలిపారు. ఈ నెల 16 న ఆంగ్లం ప్రాక్టికల్స్, 17 న నైతిక విలువలు, 19 న పర్యావరణ పరీక్షలు కళాశాలల స్థాయిలో ఇంటర్ బోర్డు నిబంధనల మేరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.



నేడు సమ్మె

దేశవ్యాప్తంగా నేడు కార్మిక సమ్మె గ్రామీణ బంద్ నిర్వహించడం చారిత్రాత్మకం. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా బీజేపీ మినహా రాజకీయ పార్టీలన్నీ కలిసి వస్తున్నాయి. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని, ఒకేసారి దేశవ్యాప్తంగా రుణమాఫీ రైతుల మరణానికి కారణమైన కేంద్ర మంత్రిని బర్తరఫ్ చేయాలని శుక్రవారం దేశవ్యాప్త సమ్మె జరుగనున్నది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ గుడులు గోపురాలు తప్ప ప్రజా సమస్యలను ఏమాత్రం పట్టించుకోవడం లేదు. మోడీని గద్దే దింపి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరుతూ జరుగుతున్న నేటి సమ్మె వల్ల ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్తంభించనున్నది.

- గ్రామీణ సమ్మెలో కార్మికులు కర్షకులు
- స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలి
- మతతత్వాన్ని రెచ్చగొట్టే మోడీని గద్దె దించాలి
- బీజేపీ మినహా రాజకీయ పార్టీలన్నీ మద్దతు

నవ తెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



పాలమూరు లాంటి వ్యవసాయమే ప్రధాన వృత్తిగా జీవించే జిల్లాలో కేంద్ర ప్రభుత్వ విధానాలు గొడ్డలిపెట్టుగా మారాయి.వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ ఇచ్చిన సిఫారసులను అమలు చేస్తేనే ఆయనకు నిజమైన గౌరవం దక్కుతుంది. వ్యవసాయ దిగుబడులకు గిట్టుబాటు ధరలు లేక ఉమ్మడి జిల్లాలో రైతులు ధర్నాలకు దిగుతున్నారు.50 శాతం మద్దతు ధరకు గ్యారెంటీ ఇవ్వాలని రైతుల కోరుతున్నారు. 60 ఏళ్లు పైబడిన ప్రతి కార్మికులు కర్షకులకు పింఛను సౌకర్యం నెలకు రూ.10 వేలివ్వాలని కోరుతున్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేస్తున్న రైతులను తన వాహనంతో తొక్కించి రైతు మరణాలకు కారణమైన కేంద్ర మంత్రిని సస్పెండ్ చేయాలి.44 లేబర్ కోడ్‌లను కుదించి నాలుగు కోడ్ లుగా మార్చి కార్మికులకు తీరని అన్యాయం చేశారు. ఇలాంటి నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని కోరుతున్నారు. విద్యుత్తు సంస్కరణ బిల్లును సైతం ఉపసంహరించుకోవాలని లేనిచో దేశవ్యాప్త ఉద్యమానికి సిద్ధం అవుతామని కార్మిక సంఘాలు హెచ్చరిస్తున్నాయి. కుటుంబం జీవించడానికి కనీస వేతనం 26000 ఇవ్వాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేసింది. యువతను మరింత బలోపేతం చేసి 14 ఆహార వస్తువులను సరఫరా చేయాలని కోరుతున్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలలో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతున్నారు. ముఖ్యంగా ప్రాజెక్టులు జాతీయ ప్రయోజనాల కోసం స్వాధీనం చేసుకునే భూములకు 2013 భూ సేకరణ చట్టం వర్తింపచేయాలని వారు కోరుతున్నారు. గ్రామాలతోపాటు పట్టణాల పరిధిలో ఉన్న ప్రజలకు సైతం ఉపాధి హామీ పనులు కల్పించి 200 పని దినాలతో పాటు రోజుకు 600 కూలి చెల్లించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి. బిజెపి అధికారంలోకి వచ్చి 10 ఏళ్లు అయిన మత రాజకీయాలు తప్ప అభివృద్ధికి చేసింది శూన్యం అని కార్మిక సంఘాలు హెచ్చరిస్తున్నాయి. కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా నేడు యావత్ ప్రజలు సమ్మెలోకి వచ్చి తమ నిరసనను తెలుపుతున్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమమే ఈ సమ్మె

దేశంలో ప్రజాస్వామ్యం కనుమరుగౌతున్నది.మత రాజకీయాలు చేసి రాజకీయంగా పబ్బం గడుపుకొంటున్నారు. ముఖ్యంగా కార్మికుల కర్షకులకు ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదు. 44 కార్మిక కోడ్ లను కుదించి తీరని అన్యాయం చేస్తున్నారు. భారతరత్న బిరుదు స్వామినాథన్ కు ఇవ్వడం మంచి పరిణామమే. కానీ ఆయన సిఫారసు చేసిన వ్యవసాయ రిపోర్టులు ఎందుకు అమలు చేయడం లేదు. అందుకే సంఘటిత అసంఘటిత కార్మికులు కర్షకులు ఉద్యోగులు కాంటాక్ట్ వ్యవస్థలో పనిచేస్తున్న వారు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరిగే సమ్మెలో భాగస్వాములు కావాలి.

ఆర్ శ్రీనివాసులు
సీఐటీయూ జిల్లా కార్యదర్శి నాగర్ కర్నూల్

సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుందాం :ఎమ్మెల్యే



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుందాం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో భాగంగా గడియారం చౌరస్తా వద్ద గోర్సేనా ఆధ్వర్యంలో నిర్వహించిన శోభా యాత్ర లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని సేవాలాల్ మహారాజ్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బంజారా సంస్కృతి సాంప్రదాయాలు భాషా, లిపి పదికాలాలపాటు ఉండి భవిష్యత్తు తరాలకు అందించాలంటే, ఇలాంటి సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. అందుకే నాతో పాటు లంబాడ ఎమ్మెల్యేలు బాలు నాయక్ గారు, శంకర్ నాయక్ మరియు ఇతర ఎమ్మెల్యేలతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి గారితో మాట్లాడి సేవాలాల్ మహారాజ్ జయంతి రోజున లంబాడీ, గిరిజన ఉద్యోగుల కు ప్రత్యేక సెలవు దినంగా ప్రకటించే విధంగా అదే రోజు క్యాజువల్ లివ్ ఇచ్చేందుకు ప్రభుత్వం నుంచి జీవో జారీ చేశారు అని ఆయన చెప్పారు.సేవాలాల్ మహారాజ్ గారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం మొత్తం స్వేచ్ఛగా జీవించే అవకాశం కలిగింది అని ఆయన చెప్పారు. హాస్టల్ లో ఉండి చదువుకునే విద్యార్థులు ఇతర విషయాలు గురించి ఆలోచిస్తూ భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దు అని, మీ తల్లిదండ్రులు కొండల్లో గుట్టల్లో ఉంటూ, మీ భవిష్యత్తు కోసం ఎంతో శ్రమకోర్చి మిమ్మల్ని ఉన్నత స్థాయిలో నిలబెట్టాలని ఆశపడుతున్నారని కాబట్టి పది సంవత్సరాలు మంచిగా చదువుకుంటే భవిష్యత్తు బంగారుమాయమై మీ తల్లిదండ్రులు మీ పై పెట్టుకున్న ఆశలు నిజం అవుతాయని ఆయన తెలిపారు. ఇప్పుడు తెలంగాణ స్వర్ణ యుగం అవుతుందని, నిరుద్యోగుల కోసం 2 లక్షల ఉద్యోగాలను ప్రభుత్వం ఇస్తుంది అని కాబట్టి ఆ ఉద్యోగాలకోసం కష్టపడి బాగా చదువుకోవాలని, ఉద్యోగాల కోసం ఉద్యమాలు చేయాల్సిన అవసరం లేదు అని, మనకోసం మన కుటుంబ కోసం బంగారు బాటలు వేసుకుందాం అని అన్నారు. బంజారా జాతి మొత్తం ఒకే జెండా క్రిందకు రావాలని, పది వర్గాలు పది జెండాలు కాకుండా సేవాలాల్ మహారాజ్ గారి జెండా క్రిందకు వచ్చి బంజారా అభివృద్ధి కి పనిచేయాలని యువతకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రఘు నాయక్, రమేష్ నాయక్, చంద్రనాయక్, తులసి రాం నాయక్, చత్రపతి నాయక్, కిషన్ నాయక్, రాము నాయక్ పాల్గొన్నారు.



మిడ్జిల్ : గిరిజనుల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని తాండాల అభివృద్యే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవ సందర్భంగా ఆయన పాల్గొని గిరిజనుల అభివృద్ధి కోసం సంత్ సేవులాలు ఎంతో కృషి చేశారని తెలిపారు. చదువు ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని గిరిజ నులందరూ పిల్లలను చదివి ంచాలని సూచించారు. అన ంతరం గిరిజన సంప్రదా యాలతో స్థానిక ప్రజాప్రతినిధులను అధికారులను ఘనంగా షాల్లో పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్, రామావత్ రాజు నాయక్, మండల , స్థానిక ఎంపిటిసి గౌస్ గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ నాయక్, , కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, బి ఆర్ ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు లక్ష్మణ్ పవర్, జేవింధర్ నాయక్ , కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సీతారాం నాయక్, తాజా మాజీ సర్పంచులు భాస్కర్ నాయక్, పెద్దగుండ్ల తండా సర్పంచ్ భాస్కర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హరిలాల్ నాయక్, %దీక్ష్మూ% పార్టీ సీనియర్ నాయకులు బాలయ్య, టీచర్ కృష్ణ నాయక్, యువ నాయకుడు శ్రీకాంత్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాను నాయక్ , శ్రీకాంత్ నాయక్, మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

బాలానగర్ : మహారాజ్ శ్రీ సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని గురువారం బాలానగర్ మండల పరిధిలోని పెద్దయపల్లి శివారులో సేవాలాల్ ఆలయంలో దొడ్లపల్లి ఎంపీటీసీ అభిమన్యు రెడ్డి .నేరెళ్లపల్లి ఎంపీటీసీ లింగు నాయక్ తదితరులు సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.అదేవిధంగా బాలానగర్ జడ్పిటిసి జరుపుల కళ్యాణి, జిల్లా గిరిజన నాయకులు లక్ష్మణ్ నాయక్, బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిడి గుట్ట శంకర్ నాయక్ జగన్‌నాయక్, గోపి నాయక్, వెంకట నాయక్,బాలు నాయక్,భాస్కర్ నాయక్ పలువురు పాల్గొన్నారు.



గిరిజన సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చాం : మాజీ మంత్రి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో గిరిజన సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చామని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో గిరిజన సేవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. మంత్రిగా ఉన్న సమయంలో గిరిజన భవన నిర్మాణం కు రూ. 1.15 కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు. పూర్తి స్థాయి వసతులు అందులో కల్పించినట్టు చెప్పారు. సేవాలాల్ మహారాజ్ దేవాలయం కోసం రూ. 41 లక్షలు ఇచ్చినట్టు చెప్పారు. గిరిజన విద్యార్థులు కోసం ప్రత్యేకంగా వసతి గృహం నిర్మాణం చేసినట్టు చెప్పారు. ఉన్నత చదువులు చదివే వారికి.. పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యేవారికి ఇది ఎంతో దోహదం చేస్తుందని తెలిపారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలోనే సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించేందుకు నిర్ణయం తీసుకుందని అన్నారు. రాష్టంలో తండాలని గ్రామ పంచాయతీలుగా మార్చి మా తండా లో మా రాజ్యం అనే గిరిజనుల చిరకాల ప్రజాస్వామిక ఆకాంక్షను నెరవేర్చినట్టు తెలిపారు. గిరిజన విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్య అందించేందుకు గురుకుల పాఠశాల లు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నరసింహులు, మాజీ వైస్ చైర్మన్ గణేష్, కౌన్సిలర్లు శ్రీనివాసులు, రామలక్ష్మణ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నవకాంత్, పాలసతీష్, ప్రతాప్ నాయక్, రమేష్ నాయక్, కిషన్ పవార్, లక్ష్మణ్ నాయక్ పాల్గొన్నారు.

"టెలీ మానస్" సేవలు సద్వినియోగం చేసుకోవాలి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఇంటర్ పరీక్షల సందర్భంగా విద్యార్థుల్లో ఉండే ఆందోళన, భయం తదితర మానసిక సమస్యలను దూరం చేసుకోవడానికి "టెలీ మానస్" సేవలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు.. సంబంధిత సేవల వివరాలు తెలియజేశారు.ఎవరైన విద్యార్థులు పరీక్షల సందర్భంగా టెన్షన్ కు గురవుతున్నట్లు తల్లిదండ్రులు గానీ, అధ్యాపకులు గుర్తిస్తే 14416 టోల్ ఫ్రీ సంఖ్యకు డయల్ చేసి భాషను, తెలంగాణ రాష్ట్రాన్ని ఎంచుకోవాలి. తదనంతరం విద్యార్థి, చదువుచున్న విద్యాసంస్థ వివరాలు తెలుపుతూ తమ సమస్యను తెలియజేయాలన్నారు.ఈ టోల్ ఫ్రీ ద్వారా మానసిక నిపుణులు, కౌన్సిలర్లు 24 గం. సేవలందించడానికి సిద్ధంగా ఉంటారన్నారు.



నవ తెలంగాణ- మిడ్జిల్

నేడే దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత బందును జయప్రదం చేయడానికి రైతు కూలీలు రైతులు ప్రజాసంఘాల నాయకులు కార్మికులు సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ రాములు తెలిపారు. గురువారం మండలంలోని వాడియాల గ్రామంలో సమ్మె గోడ పత్రికను రైతులు ,కార్మికులతో కలిసి విడుదల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయిన రైతన్న కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ప్రశ్నించారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి నేడు చేస్తున్న సమ్మెకు పూర్తిగా మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఆనెగళ్ళ జంగయ్య ,నరసింహ, ఆనందు పరిమళ రాజు, ,జంగయ్య రాజేష్, తిరుపతయ్య చంద్రయ్య రాజు మహిళా రైతులు బంగారు, జంగమ్మ ,పోచమ్మ లక్ష్మమ్మ , రాములమ్మ, మైసమ్మ, పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : కేంద్ర రైతు, కార్మిక సంఘాల పిలుపు మేరకు శుక్రవారం జరిగే దేశవ్యాప్త సంపూర్ణ సార్వత్రిక సమ్మె గ్రామీణ భారత్ బంద్ కు మద్దతుగా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ మద్దతు ప్రకటించాయి. ఉపాధ్యాయుల నిరసన ప్రదర్శన స్థానిక

నేడే దేశవ్యాప్త సమ్మె

తెలంగాణ చౌరస్తా వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకులు కె. రవికుమార్, ఎస్. వెంకటేష్, ఆదిత్య, మహమూద్ మాట్లాడుతూ కేంద్రం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, రైతులకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని, విద్యుత్ చట్ట సవరణను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను, అమ్మకాన్ని నిపివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్. కిష్టయ్య, పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ రాఘవాచారి,పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె. రామదాసు,శ్యాస్కర్, శ్రీనివాసులు,హేమంత్ కుమార్, విజయలక్ష్మ, వామన్ కుమార్, జయంతి, నర్మద,అజయ్, జావీద్, ఓంకార్, రవీందర్ గౌడ్, నర్సప్ప, కతలయ్య, చంద్రయ్య, కురుమయ్య శాంతకుమారి పాల్గొన్నారు...

మహబూబ్ నగర్ : ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా శుక్రవారం సార్వత్రిక సమ్మె జరగబోతుందని. ఈ సమ్మెలో సకల కార్మికులు, వ్యవసాయ కూలీలు, రైతులు ఉ,ద్యోగ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఆల్ ట్రేడ్ యూనియన్స్ తరుపున సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

హన్వాడ : ఫిబ్రవరి 16న జరుగు దేశవ్యాప్త సమ్మెను అన్ని కార్మిక సంఘాలు జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మన్నపురం రాములు కెవిపిఎస్ మండల అధ్యక్షులు శంకరరావు పేర్కొన్నారు గురువారం మండల పరిధిలోని టంకర యారోన్ పల్లి తిరుమలగిరి గ్రామాల్లో ఇంటింటికి కరపత్రాలు ప్రంచారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం



మండల అధ్యక్షులు మనపురం రాములు మండల అధ్యక్షులు టంకర రాములు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతు కూలీల సమస్యలను పరిష్కరించకుండా సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీలో ఆందోళన చేస్తున్న రైతుల పైన లాఠీఛార్జ్ టి యర్ గ్యాస్ ఉపయోగించడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో రైతు కూలీల నాయకులు బాలకృష్ణయ్య నాగిరెడ్డి ,సుతార్ ,రవి దాసు ,చిన్నమ్మ ,ఇందిరమ్మ వెంకటయ్య ,పలువురు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : దేశవ్యాప్తంగా కార్మికులు రైతుల సమస్యలపై శుక్రవారం జరుగుతున్న బందులో జిల్లాలోని ఏఎన్ఎంలు పాల్గొంటారని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రామ్మోహన్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎందు సెకండ్ ఏఎన్ఎంల సమస్యల పైన 16 తారీకు జరిగే సమ్మె నోటీసు డిఎంహెచ్ఓ జిల్లా అధికారి డాక్టర్ కృష్ణ కు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మహబూబ్‌నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాకం రామ్మోహన్ మహిళా సమైక్య నాయకురాలు భాగ్యలక్ష్మి సెకండ్ ఏఎన్ఎం జిల్లా అధ్యక్షురాలు జయమ్మ మహిళా నాయకురాలు రాణి రజిత చంద్రకళ గిరిజ అనురాధ అలివేలు రేణుక ఎల్లమ్మ రాధిక తదితరులు పాల్గొన్నారు.



సార్వత్రిక సమ్మెకు మద్దతుగా ఉపాధ్యాయులు ప్రదర్శన



నవతెలంగాణ - వనపర్తి :
రైతులు, కూలీలు కార్మికులు ఇచ్చిన సార్వత్రిక సమ్మెకు సంఘీభావంగా గురువారం వనపర్తి లో యుఎస్పిఎస్ ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్ యూటిఎఫ్, డీటిఎఫ్ నాయకులు ఎస్.ఎస్.రవిప్రసాద్ గౌడ్ ,డి.కృష్ణయ్య ,కే.యేసోఫ్, మద్దిలేటీ మాట్లాడుతూ ఢిల్లీలో రైతులు చేపట్టిన ఆందోళన నెరవేర్చాలని డిమాండ్ చేశారు.సమ్మెకు సంఘీభావంగా ఆయా పాఠశాలలో నల్లరుబ్బన్లు ధరించి నిరసన చేయాలని కోరారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా దగ్గర నిరసన వ్యక్తం చేసి అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బి.వెంకటేష్, బి శ్రీనివాసులు శాంతన్న, చిరంజీవి, బి నరేందర్, మురళి లక్ష్మణ్ గౌడ్ వెంకటేష్ ఐ నారాయణ శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు ఎంపీడీవోగా సుజాత



ఆత్మకూర్;వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల ఎంపీడీవోగా ఎస్.బి.సుజాతమ్మ గురువారం తన చాంబర్‌లో పదవీ బాధ్యతలు చేపట్టారు.ఇక్కడ పనిచే సిన ఆర్.వెంకటేశ్వర్లు సిద్దిపేట జిల్లా కొండపాక మండ లానికి బదిలీపై వెళ్లారు.ఆయన స్థానంలో రేవల్లి మం డల ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న సుజాత ఆత్మ కూరు మండల ఎంపీడీవోగా బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా ఎంపీపీ బంగారు శ్రీనివా సులు,వైస్ ఎంపీపీ కోటేష్ నూతన ఎం.పీ.డీ.వో సుజాతమ్మ...పుష్పగుచ్ఛమిచ్చి స్వాగతం పలికారు. కార్యక్రమంలో సూపరిండెంట్ పార్వతమ్మ, సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్ రెడ్డి ,జూనియర్ అసిస్టెంట్ రమేష్ ,పంచాయతీ కార్యదర్శులు శ్రీధర్ ,జయమ్మ, ఈశ్వరమ్మ, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఈ కేవైసీ తప్పనిసరి



నవ తెలంగాణ - వీపనగండ్ల
రైతులు తప్పనిసరిగా ఈ కేవైసీ నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి డాకేశ్వర్ గౌడ్ అన్నారు. మండల పరిధిలోని తూముకుంట గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో రైతులతో , గ్రామస్తులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందించే పిఎం కిసాన్ సమ్మాన్ నిధి వంట సహాయం డబ్బులు పొందే రైతులు బ్యాంకు అకౌంట్ కు ఆధార్ లింకు చేసుకోవాలని అన్నారు . పిఎం కిసాన్ పొందే రైతులు పీఎం కిసాన్ హెూటల్ ద్వారా లేదా సన్ యాప్ ద్వారా ఈ కేవైసీ నమోదు చేసుకోవాలన్నారు. లేదా రైతులు సమీపంలో ఉన్న సిఎస్సి, మీసేవ కేంద్రాలలో తప్పనిసరిగా ఈ కేవైసీ నమోదు చేసుకోవాలని పీఎం కిసాన్ సమ్మన్ నిధి డబ్బులు రైతుల ఖాతాలో జమ కావని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ రైతులు , అంగన్వాడి కార్యకర్తలు గ్రామపంచాయతీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఎస్సై కి ఘన సన్మానం



నవతెలంగాణ - పెబ్బేరు
పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో గల కిష్టారెడ్డి పేటలోని శ్రీ వేణు గోపాల స్వామి ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు స్వామి వారిని పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి దర్శించుకున్నారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి ని శాలువ,జ్ఞాపికతో సన్మానించారు. ఆయన మాట్లాడుతూ పురాతన ఆలయాలలో ఒకటి అయినటువంటి వేణుగోపాల స్వామిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. గుడిలో దొంగతనాలకు తావు లేకుండా చూసుకోవాలని,భద్రతా దృష్ట్యా సీసీ కెమెరాలను అమర్చుకోవాలని, గ్రామంలో ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

- ఎన్ఎస్ఎస్ విద్యార్థులు అవగాహనా సదస్సు



నవతెలంగాణ -పెద్దమందడి
పెద్దమందడి మండల పరిధిలోని వెలటూరు గ్రామంలో గురువారం శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం ఉద్యాన కళాశాల విద్యార్థులు జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం యూనిట్-2 నాలుగవ రోజులో భాగంగా వెల్టూరు గ్రామంలో స్వచ్ఛభారత్ లో భాగంగా వెల్టూరు గ్రామ వీధులలో పరిసరాలను శుభ్రం చేశారు.గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యం తదితరవిషయాలపై అవగాహనా కల్పించారు. మన పరిసరాలు శుభ్రంగా ఉండడం వల్ల మనకు ఎటువంటి అనారోగ్య సమస్యలు రావని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ డా. విద్యవిద్యార్థులు గ్రామ ప్రజలకు తెలియజేశారు. శుక్రవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు తెలిపారు.కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ డాక్టర్ విద్య, పంచాయతీ సెక్రెటరీ, విద్యార్థులు పాల్గొన్నారు.

అసెంబ్లీలో ప్రస్తావనపై సంబురాలు



నవతెలంగాణ - ఆత్మకూర్
ఆత్మకూరు పట్టణంలో గురువారం సాయంత్రం గాంధీ చౌక్ నందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మక్తల్ ఎమ్మెల్యే మార్కెట్ శ్రీహరి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఆత్మకూర్ పట్టణ పరిసర ప్రాంతాల ప్రజల చిరకాల వాంఛ అయినటువంటి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు ఆవశ్యకత గురించి శాసనసభలో మాట్లాడినందుకు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన సంఘ నాయకులు తులసిరాజు ఆత్మకూరు మండల మాజీ అధ్యక్షులు రహమతుల్లా కాంగ్రెస్ నాయకులు గణేష్, రషీద్ ,రఫీక్ ,రాఘవేంద్ర, నాగేష్, చాంద్‌పాషా, వెంకట్ నరసింహారావు, టీ ఆంజనేయులు, ఆత్మకూరు మహిళా సంఘం అధ్యక్షులు విజయలక్ష్మి ,అనిత, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికి ఆచరణీయం సేవాలాల్ సన్మార్గం

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్



నవతెలంగాణ - వనపర్తి
బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సద్గురు సేవాలల్ మహారాజ్ చూపిన సన్మార్గం ప్రతి ఒక్కరికీ ఆచరణీయం కావాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. గురువారం సంత్ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి వేడుకలను గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వనపర్తి జిల్లాలోని నాగవరం వద్ద గిరిజన భవన్ లో ఏర్పాటు చేసిన భోగ్ భండార్ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి ముఖ్య అతిథులు గా హాజరయ్యారు. ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ కు బంజారా సంఘ నాయకులు, పెద్దలు గిరిజన సాంప్రదాయ పాగిడినీ తలకు చుట్టి సాదరంగా ఆహ్వానించారు. సంత్ శ్రీ సద్గురు సెవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేయడమే కాకుండా అక్కడ ఏర్పాటు చేసిన భోగ్ భండార్ (యజ్ఞం ం హెూమం) కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ బంజారాలకు ఒక గురువుగా సన్మార్గంలో పయనించేందుకు దిశా నిర్దేశం చేశారన్నారు. అబద్ధాలు ఆడవద్దు, జీవ హింస చేయరాదు, మత్తుపానియాలు సేవించ రాదు, విద్యాబుద్దులు నేర్చుకోవాలన్నారు. , గోవులను పోషించాలని అలాగే అనేక విషయాలను హితబోధ చేశారనీ గుర్తు చేశారు. బంజారాలు సేవాలాల్ చూపిన మార్గంలో పయనించి ఉన్నత చదువులు, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలనీ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ గిరిజనులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి శ్రీనివాస్, గిరిజన ఉద్యోగ సంఘాల నాయకులు, గిరిజన నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామీణ బంధు కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలి



నవతెలంగాణ - వీపనగండ్ల
ఫిబ్రవరి 16 గ్రామీణ బంధు కార్మికుల దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన గ్రామీణ బంధు దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలన్నారు. ప్రతి గ్రామంలో కిరాణా షాపులు, హెూటల్లు ,వ్యాపారస్తులు, స్వచ్ఛందంగా షాపులు మూసి బంధుకు సహకరించాలన్నారు. ఢిల్లీలో మూడు రోజుల రైతులు ఆందోళన కార్యక్రమంలో పడుతుంటే రైతులపై భాష్ప వాయువులు ఇచ్చి రైతులపై దాడులు లాటిచార్జీలు చేయడం దారుణమన్నారు. రైతులు సమస్యలు పరిష్కరించాలని శాంతియుత వాహనంలో నిరసన చేస్తుంటే లాఠిచార్జి చేయడం ఏంటని ప్రశ్నించారు.కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏం కృష్ణయ్య, మహబూబ్ భాష ,మురళి , మౌలాలి మండల నాయకులు ఈశ్వర్, ఆశన్న తదితరులు పాల్గొన్నారు



ఆత్మకూరు; నేడు జరుగు సమ్మె కార్మిక రైతు వ్యతిరేక కార్మిక చట్టాలను రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాబర్ట్, జిల్లా కార్యదర్శి మోష అన్నారు. ఢిల్లీ సరిహద్దులో జరుగుతున్న ధర్నాకు మద్దతుగా ఆత్మకూర్ పట్టణ, లో షాప్ యజమానులు మద్దతు తెలిపాలని పట్టణంలో బస్టాండు అంబేద్కర్ చౌరస్తా, గాంధీ చౌరస్తా వరకు కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాబర్ట్, జిల్లా కార్యదర్శి మోష ,జిల్లా నాయకులు శ్రీహరి ,శాంతి సంఘం నాయకులు నరసింహ శెట్టి, ఆంజనేయులు, మూలమల్ల, చెన్నప్ప లింగన్న , ఇతరులు పాల్గొన్నారు.

అలాగే 16న గ్రామీణ బంధు సమ్మెను జయప్రదం చేయండని తెలంగాణ వ్యవసాయ కార్తిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు ఆత్మకూరు మండలం గుంటిపల్లి మోట్లంపల్లి గ్రామాలలో ఫిబ్రవరి 16 గ్రామీణ బంధు సమ్మెను జయప్రదం చేయాలని కరపత్రాల పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రైవేటీకరణ కార్మిక రైతు వ్యతిరేక మూడు చట్టాలని వెనక్కి తీసుకోవాలని స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేయాలని రైల్వే రక్షణ విద్యుత్ రంగాలను ప్రైవేటీకరణ చేయరాదని దళితులు గిరిజనులు మైనార్టీలు మహిళలపై దాడులను కేంద్రంలో అరికట్టాలని ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలు రైతులు వ్యవసాయ కూలీలు అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని బంధును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయుడు మరియు ఉపాధి కూలీలు పోలన్న రాములు నరసింహ వెంకటన్న ఘటన తదితరులు పాల్గొన్నారు.



పార్లమెంటు ఎన్నికల్లో సర్వం సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్



నవతెలంగాణ - వనపర్తి
వచ్చే పార్లమెంట్ ఎన్నికలకు ఈవియం ల పంపిణీలతో పాటు ఓట్ల లెక్కింపుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి చిట్యాల వద్ద ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డు గోదాములను పరిశీలించారు. పార్లమెంట్ ఎన్నికలకు వనపర్తి ఇవియంల పంపిణీ తో పాటు వనపర్తి, గద్వాల, అలంపూర్ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు సైతం ఇక్కడే నిర్వహించడం జరుగుతుందన్నారు. అందుకు అనుగుణంగా గోదాంలలో స్ట్రాంగ్ రూమ్, లెక్కింపు కు 20-24 టేబుల్ ఏర్పాటు చేసేవిధంగా పకడ్బందీగా ఏర్పాట్లు చేసి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రోడ్లు, భవనాల అధికారులకు ఆదేశించారు. మీడియా కేంద్రంతో పాటు పోలీస్, సెక్యూరిటీకి సంబంధించి తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆర్. అండ్ బి కార్యనిర్వహక ఇంజనీరు దేశ్య నాయక్, సి. సెక్షన్ సూప రింటెండెంట్ రమేష్ రెడ్డి, డిఎస్ఒ. శ్రీనాథ్అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతు,కార్మికులకు కేంద్రం ప్రభుత్వం వివక్ష

- నేడు గ్రామీణ బందును జయప్రదం చేయండి



నవతెలంగాణ - మదనాపురం
ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నేడు చేపట్టే గ్రామీణ బంధు సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్తిక సంఘం మదనపురం మండల కార్యదర్శి చీర్ల ప్రసాద్ ,మండల అధ్యక్షులు చిరంజీవి అన్నారు. గురువారం మండలంలోని అజ్జకొల్లు,రామన్ పాడు, తిరుమలయ్యపల్లి గ్రామాలలో సమ్మెను జయప్రదం చేయాలని కరపత్రాల పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు.నరేంద్ర మోడీ బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రైవేటీకరణ, కార్మిక, రైతు వ్యతిరేక మూడు చట్టాలను వెనక్కి తీసుకోవాలని, స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేయాలన్నారు. రైల్వే రక్షణ, విద్యుత్ రంగాలను ప్రైవేటీకరణ చేయరాదని వెల్లడించారు.దళితులు, గిరిజనులు, మైనార్టీలు, మహిళలపై దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు .ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలు, రైతులు, వ్యవసాయ కూలీలు అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో సమ్మెలో పాల్గొని గ్రామీణ బంధును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఎన్ఎం జిల్లా అధ్యక్షులు వెంకటేష్,"కెవీపీఎస్ జిల్లా ఉపా ధ్యక్షులు వెంకట రాములు,వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు మన్యం,బి.మన్యం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి



నవతెలంగాణ -మదనాపురం
మదనాపురం మండలంలోని రామన్ పాడ్,నర్సింగపురం, కొన్నూర్ తాండలలో గిరిజనులు సంత్ సేవలాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.గ్రామస్తులతో ,వివిధ పార్టీ నాయకులతో కలిసి గిరజనుల ఆరాధ్య దైవమైన సేవాలాల్ 285వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి సేవలను కొనియాడారు.మదనాపురం అంబేద్కర్ చౌరస్తాలో బంజారా నృత్యాలతో అలరించారు.కార్యక్రమంలో టీపీసీసీ మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎండి అంజద్ అలీ, మాజీ సర్పంచ్ కురుమూర్తి, నాయకులు రాములు,లక్ష్మణ్ నాయక్, ఓసరాం నాయక్, మేస్త్రి కురుమన్న,వాకిటి రామకృష్ణ,నందు నాయక్, చిత్యా నాయక్,ఖలీలు,సురేష్ నాయక్,గోవిందు నాయక్,మహేష్ నాయక్,రాజు నాయక్, ఎండి సాజిద్ అలీ, నరేష్ గౌడ్, ఆంజనేయులు,సాయిరాం, శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మదనపురం కేజీబీవీ ఎస్ఓ రేణుకను వెంటనే సస్పెండ్ చేయాలి

- డిమాండ్ చేసిన ఎస్ఎఫ్ఐ
- విద్యా వ్యవస్థను గాలికి వదిలేసిన అధికారులు
- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి





నవతెలంగాణ - మదనాపురం
మదనాపురం మండలంలోని కేజీబీవీ పాఠశాలలో 242 మంది విద్యార్థులు చదువుతున్నట్లు ఎస్ఎఫ్ఐ వెల్లడించింది. బుధవారం వంట వర్కర్లు రాలేదని పాఠశాల బాలికలతో చపాతీలు చేయించడం ఘోరామని విమర్శలు గుప్పించారు.ఒక్కొక్కరు రెండు చపాతీలు చొప్పున మొత్తం 484 చపాతీలను ఎస్ఓ విద్యార్థినీల చేత్తో చేయించారని ఆరోపించారు.

ఫోన్లో వివరాలు వెల్లడించిన ఎస్ఓ రేణుక..

వంటలు వండే వర్కర్లు లేని సందర్భంలో అలా చేయించామని, తప్పును ఒప్పుకుంటూ ఇలాంటి సంఘటన జరగదని చెప్పున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి తెలిపారు.గతంలో కూడా ఇలాంటి సందర్భాలు జరిగిన కూడా పట్టించుకోని పరిస్థితి ఉందన్నారు.ఆర్డీవోకి వినతి పత్రం ఇచ్చిన కూడా ఎస్ఓ మీద ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు. అయినా ఎస్ఓ ప్రవర్తన మారడం లేదని ఆరోపించారు. విద్యార్థినీలకు పెట్టే అన్నం రుచిగా లేదని తల్లిదండ్రులు ఎంత మొత్తుకున్నా.... కేజీబీవీ ఎస్ఓ చెవున పట్టించుకోకుండా ఉందన్నారు.

సందర్శించిన జిసిడివో సుబ్బలక్ష్మి..

మదనపురం కేజీబీవీని గురువారం నాడు సందర్శించిన సందర్భంగా ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంగా ఫోన్ చేసి మాట్లాడారు.ఎస్ఓపై చర్యలు తీసుకుంటామని ఈ ఘటనకు సంబంధించిన బాధ్యులపై చర్యలు చేపడతామని సమాధానం ఇచ్చినట్లు ఎస్ఎఫ్ఐ మొగిలి వివరించారు. కానీ వనపర్తి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి కేజీబీవీలో జిసిడివో,డిఇఓ పర్యవేక్షణ కరువైందని, జిల్లా వ్యాప్తంగా ఇలాంటి ఘటనలు మరెన్ని చూడాల్సి వస్తుందోనని అసహనం వ్యక్తం చేశారు.ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి మదనపురం కేజీబీవీ ఎస్ఓ రేణుకను వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేయడం జరిగింది. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు ఎద్దేతున ధర్నా నిర్వహిస్తామని డిమాండ్ చేయడం జరిగింది..

నేడు సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని గౌరవ ఎంపీటీసీ సభ్యులు, జడ్పీటీసీ సభ్యులు, మండల కో-ఆప్షన్ సభ్యులు, మండల స్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పత్రికా విలేకరులకు 16న ఉదయం 10.30గంటలకు సాధారణ సర్వసభ్య సమావేశంను నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి అందరు హాజరుకావాలని ఎంపీడీఓ ఈ.కృష్ణయ్య తెలిపారు.

జిల్లా నుంచి 54 మంది ఎంపిక

కందనూలు : జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకుల సొసైటీలకు కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయ, అధ్యాపకుల అభ్యర్థులకు నియామక పత్రాలను గురువారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకోనున్నారు. అందుకుగాను నాగర్‌కర్నూలు జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆర్టీసీ బస్సులో వారు హైదరాబాదుకు బయలుదేరారు. గురువారం ఉదయం కలెక్టరేట్ ప్రాంగణం నుండి ఈ బస్సు ఆయా గురుకులాల ప్రిన్సిపల్, ఆర్‌సీఓలు దగ్గరుండి సాగనంపారు. జిల్లా నుంచి 54మంది పరీక్షల్లో ఎంపికైన ఉపాధ్యాయ, అధ్యాపకుల బృందం బయలుదేరినట్లు మహాత్మ జ్యోతి బాపూలే గురుకుల ఉమ్మడి జిల్లా ఆర్‌సీఓ వెంకట్ రెడ్డి తెలిపారు. ఎంపికైన ఉపాధ్యాయ, అధ్యాపకులకు గురువారం హైదరాబాద్‌లోని ఎల్ బీ స్టేడియంలో సీఎం మీదుగా నియామక పత్రాలు అందుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ గురుకులాల ఆర్‌సీఓ వెంకట్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, ఆయా గురుకులాల అధికారులు, అభ్యర్థులు పాల్గొన్నారు.

జాతీయ హరిత దళాలపై ఒకరోజు శిక్షణ



కందనూలు : లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ నాగర్‌కర్నూల్‌లో ఎంపిక చేయబడిన 50పాఠశాలల నుండి ఒక ఉపాధ్యాయుడు, ముగ్గురు విద్యార్థులకు జాతీయ హరిత దళాలపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నివారించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అది నేలను, నీటిని కాలుష్యం చేసి మానవ మనుగడకే ముప్పు తెస్తుందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయ మార్గాలపై 17న లిటిల్ ఫ్లవర్ హై స్కూల్‌లో డ్రామా, మోనో యాక్షన్ పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ముఖ్యఅతిథిగా హాజరైన సెక్టోరల్ అధికారి షర్ఫుద్దీన్ మాట్లాడుతూ పాఠశాలల్లో ఎకో క్లబ్స్ బాధ్యత ఎంతో ఉందని ప్లాస్టిక్ ల నివారణ గూర్చి ప్రతి ఒక్కరికి తెలిపాలన్నారు. అనంతరం పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎన్జీసి స్టేట్ కో-ఆర్డినేటర్ రాజశేఖర్, ఉపాధ్యాయులు సురేష్ బాబు, రాజశేఖర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా నూతన రవాణాధికారిగా నవీన్



కందనూలు : జిల్లా రవాణా శాఖ అధికారిగా నవీన్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన గురువారం ఆర్టీఏ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. నారాయణపేట జిల్లా నుండి ఆయన నాగర్‌కర్నూల్ జిల్లాకు బదిలీపై వచ్చారు. ప్రస్తుతం నాగర్‌కర్నూల్ జిల్లా డీటీవోగా పనిచేస్తున్న ఎర్రి స్వామి సికింద్రాబాద్ డివిజన్ పరిధి రవాణా శాఖ అధికారిగా బదిలీపై వెళ్లారు. బదిలీపై వెళ్తున్న డీటీఓ ఎర్రి సామిని కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు.

వెంకన్నస్వామికి బంగారు ఆభరణాలు బహుకరణ



బిజినేపల్లి : మండల పరిధిలో ని పాలెం గ్రామంలో 1962లో వెలిసిన శ్రీ అలర్మేల్ మంగ వెంకటే శ్వర స్వామి వారికి బంగారు పూత పూసిన అభయ హస్తం, వామహ స్తం పాలెం గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రిన్సిపాల్ పి.కృష్ణగౌడ్, మం జుల దంపతులు స్వామివారికి గురు వారం దేవాలయంలో ఆలయ ఈవో రంగారావుకి అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు కొరవి రామానుజ చార్యులు, సమర్పించిన అభయాహస్తం, వామహస్తలకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి స్వీకరించారు. 0స్వామివారిని కోరిన కోరికలు తీరడంతో మొక్కులు, ముడుపులు సమర్పిస్తున్నామని వారు తెలిపారు. వీటి విలువ లక్షా పదివేలు ఉన్నట్లు డాక్టర్ శరత్‌చంద్ర గౌడ్, శ్రీహితలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జున్నా శేఖర్ రెడ్డి, ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, మోహన్ బాబు, గాడి సురేందర్, రాఘవేందర్ గౌడ్, శివ, జగదీష్, తదితరులు ఉన్నారు.

జేఈఈలో గురుకుల విద్యార్థులు ప్రతిభ



బిజినేపల్లి : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు జాతీయ స్థాయిలో నిర్వహించిన జేఈఈ మెయిన్స్ పరీక్షలో అనిల్ 70.54, రామకృష్ణ 62.36 ఉత్తమ ర్యాంకులు సాధించి తమ సత్తా చాటారు. పేదింటి విద్యా కుసుమాలు ప్రైవేట్‌కి దీటుగా ర్యాంకులు సాధించడం పట్ల విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ సుమతి అభినందించారు. జేఈఈ మెయిన్స్ పరీక్షలలో బిజినపల్లి సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు ఐఐటీ అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురుకుల విద్యాలయాల్లో చదువుతున్న తమ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ప్రభుత్వ అందిస్తున్న వసతులు ఉపయోగించుకుని గొప్ప విజయాలు సాధించిన ట్లు తెలిపారు. జేఈఈ మెయిన్స్‌లో మంచి ఫలితాలు సాధించడంలో విద్యార్థుల కు కృషి పట్టుదల ఎంతో ఉందన్నారు. తమ అధ్యాపకుల చొరువతో బిజినపల్లి గురుకుల పాఠశాలకు జిల్లాస్థాయిలో మంచి పేరు గడిచిందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని మెరుగైన ఫలితాలు సాధిస్తామని విద్యార్థులకు తమ సహకా రం తప్పకుండా ఉంటుందన్నారు. చదువుకు పేదరికం అడ్డు కాదన్నారు. విజయం సాధించిన విద్యార్థులే ఇందుకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలల్లో హిమోగ్లోబిన్ పరీక్షలు



నవతెలంగాణ-పెంట్లవెల్లి

మండల కేంద్రంలో గురువారం విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలలో భాగంగా హిమోగ్లోబిన్ టెస్టులు నిర్వహించారు. విద్యార్థులకు హిమోగ్లోబిన్ శాతం సమృద్ధిగా ఉండాలని హిమోగ్లోబిన్ శాతాన్ని పెంపొందించడానికి పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనంలో భాగంగా విద్యార్థులకు గుడ్డును, ఆకుకూరలను చక్కని ఉడికించినటువంటి కూరగాయ లను వంటి పదార్థాలను తీసుకోవడం వల్ల విద్యార్థులలో హిమోగ్లోబిన్ శాతం పెరుగుతుందన్నారు. శుభ్రంగా చేతులు కడుక్కొని భోజనం చేయాలని వైద్యాధికారులు వినోద్ కుమార్ సూచించారు. హిమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉన్నటువంటి విద్యార్థులు పాలు, గుడ్లు, కూరగాయలు, ఆకుకూరలు వంటి పదార్థాలను తినాలని ఆయన సూచించారు. ఇట్టి కార్యక్రమంలో సీవీ.రావు, రంగినేని శ్రీధర్, రామకృష్ణ సీఆర్పీ, రాజేందర్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఎన్నికల ఆప్స్‌పై అవగాహన



నవతెలంగాణ-కందనూలు

కేంద్ర ఎన్నికల సంఘం త్వరలో జరగనున్న ఎన్నికల దృష్ట్యా అన్ని జిల్లాల కలెక్టర్, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహించే వివిధ రకాల ఆప్స్ సివిజిల్, ఈఎస్ఎంఎస్, ఎంకోర్, ఈటీపీబీఎంఎస్‌లను ఎలా ఉపయోగించాలో, ఎలా పని చేస్తాయో అధికారులకు సవివరంగ వివరించారు. ఇట్టి సమావేశంలో అధికారులకు గల అన్ని రకాల సందేహాలను కేంద్ర ఎన్నికల సంఘం నివృత్తి చేశారు. అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే లోక్‌సభ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు, అభ్యర్థులు ప్రజలను ఎలాంటి ప్రలోభాలకు గురిచేయకుండ వుండెందుకు కేంద్ర ఎన్నికల సంఘం తెచ్చిన అనీ రకాల ఆప్స్ గురించి అధికారులు క్షుణ్ణంగా తెలుసుకోవాలని కోరారు. కేంద్ర ఎన్నికల సంఘం వాడుకలోకి తెచ్చిన సివిల్ అప్‌ని ప్రజల్లోకి విసృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ కుమార్ దీపక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ సీతారామారావు, జడ్పీ సీఈఓ, దేవ సహాయం, డీఆర్డీఓ పీడీ ఓబులేసు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ జిల్లా పార్లమెంట్ ఎన్నికలను పారదర్శంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లాలోని సాంకేతిక నిపుణులు తమ నైపుణ్యం పెంచుకోవడమే కాకుండా అనుమానాలు నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ సూచించారు. గురువారం మధ్యాహ్నం న్యూఢిల్లి నుండి కేంద్ర ఎన్నికల కమిషన్ సాంకేతిక నిపుణులతో జిల్లాలలోని రిటర్నింగ్ అధికారి, సహాయ రిటర్నింగ్ అధికారి, సాంకేతిక సిబ్బందికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ ఇచ్చారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ శిక్షణలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఎన్నికల్లో సాంకేతికత మరింత పెరింగిందన్నారు. పారదర్శకత కొరకు సివిజిల్ యాప్ నిర్వహణ, ఈఎస్ఎంఎస్ వంటి యాప్‌లతో పాటు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, సువిధ ద్వారా పారదర్శక నిర్వహణ కోసం ఆన్‌లైన్ ద్వారా అమలు చేయటం, పర్యవేక్షిస్తామన్నారు. ఇఎస్ఎంఎస్, ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ యాప్‌ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. దీనివల్ల సీజర్ విషయాలు రిపీట్ కాకుండా ఉండటానికి దోహద పడుతుందన్నారు. సి-విజిల్, ఎంకోర్, సువిధా వంటి యాప్‌లపై సాంకేతిక సిబ్బందికి, రిటర్నింగ్ అధికారి సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చి అనుమానాల నివృత్తి చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్, సర్విలియన్ టీం ద్వారా సీజ్ చేసిన సీజింగ్ అమౌంట్‌ను క్లియర్ చేయటం, ఫిర్యాదులు మళ్ళీ మళ్ళీ రిపీట్ కాకుండా యాప్‌ను ఆదునికరించామన్నారు. నిపుణులు ఇస్తున్న శిక్షణను జిల్లాలోని సాంకేతిక సిబ్బంది క్షుణ్ణంగా ఆకళింపు చేసుకొని పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. న్యూ ఢిల్లీ నుండి సంతోష్ పోతారియా, సౌరబ్ రాయ్ ఆన్‌లైన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. జిల్లా నుండి అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ రెవిన్యూ కే.సీతారామారావు, డీఆర్డీఏ పీడీ ఓబులేసు ఇతర సాంకేతిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- అఖిలపక్ష పార్టీల నాయకుల పిలుపు

నవతెలంగాణ-కందనూలు

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, కర్షక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొనాలని కార్మిక సంఘాల నేతలు, అఖిలపక్ష పార్టీల నాయకులు నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో సమస్త ప్రజానీకానికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి అఖిలపక్ష పార్టీల నాయకులు సీపీఐ రాష్ట్ర నాయకులు ఆనంద్ జీ, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు, కాంగ్రెస్ జిల్లా నాయకులు శ్రీనివాసులు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తుందన్నారు. దీని మూలంగా కార్మిక వర్గం పూర్తిగా సంక్షోభంలోకి నెట్టబడిందన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగాలను ఇవ్వకపోగా కార్మిక చట్టాల నిర్వీర్యానికి పూనుకున్నదన్నారు. 42 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా మార్చి కార్మిక వర్గాన్ని విచ్చిన్నం చేశారని, దీని మూలంగా కనీస వేతనాలు చట్టం ఏమాత్రం అమలు చేయకుండా కాగితాలకు పరిమితం చేశారన్నారు. దేశంలో కనీస వేతన రోజువారి వేతనాన్ని రూ.175గా నిర్ణయించడం కేంద్ర ప్రభుత్వం యొక్క కార్మిక వ్యతిరేక ప్రభుత్వమని ఈ సందర్భంగా నిరూపించుకున్నారు. 1948లో వచ్చిన కనీస వేతన చట్టాన్ని నేటికీ అమలు చేయకుండా పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్నారన్నారు. ఈ దేశానికి సంపద సృష్టికర్తలు పెట్టుబడుదారులు అని మోడీ చెప్పడం మోడీ నిరంకుశ వైఖరి బయటపడిందన్నారు. అందులో భాగంగా దేశానికి అన్నం పెట్టే రైతన్నలు పండించిన పంటకు గిట్టుబాటు ధర కావాలని గత సంవత్సరం దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తే రైతు చట్టాలను వెనక్కి తీసుకోనని ప్రగల్భాలు పలికిన నరేంద్ర మోడీ రైతుల పోరాటంతో దిగివచ్చి రైతు చట్టాలను వెనక్కి తీసుకున్నారని వారు ఆరోపించారు. మళ్లీ మూడు రోజుల క్రితం దేశవ్యాప్తంగా రైతన్నలు పంటలకు కనీస మద్దతు ధర ఎంఎస్పీ రేటు కల్పించాలని శంభు ఢిల్లీ సరిహద్దు ప్రాంతంలో గత మూడు రోజులుగా రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తుంటే సమస్యలు పరిష్కరించాల్సిన కేంద్ర ప్రభుత్వం రైతుల పైకి భాష్పవాయు గోళాలు, రబ్బర్ బుల్లెట్లు ప్రయోగిస్తూ రోడ్లపై ముళ్లకంచలు వేసి మేకులు బిగిస్తూ రైతుల యొక్క చెవులు పగిలిపోయే విధంగా శబ్దాలు చేస్తూ భజ్రాంతుల గురి చేస్తున్నారని వారు మండిపడ్డారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం రైతు సంఘాల నాయకులతో వెంటనే చర్చలు జరిపి పంటలకు కనీస మద్దతు ధర, కార్మికులకు కనీస వేతనాలు, లేబర్ కోడ్‌లు రద్దు వంటి వాటిని పరిష్కరించాలని వారు డిమాండ్ చేస్తూ నేడు జరిగే సమ్మెలో పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కౌన్సిలర్ నిజాముద్దీన్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామ య్య, సీపీఐ నాయకులు వెంకటేష్, సీఐటీయూ జిల్లా కోశాధికారి కొంపల్లి అశోక్ పాల్గొన్నారు.



సమ్మెకు అఖిల భారత యువజన సమాఖ్య మద్దతు...

జిల్లా కేంద్రంలోని లక్ష్మణాచారి భవన్‌లో ఏఐవైఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి బిచ్చ శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి రాకముందే బీజేపీ ప్రభుత్వం వస్తే ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని నిరుద్యోగులకు ఉపాధి వద్దకు కల్పిస్తామని దేశ ప్రధాని ఇచ్చిన మాట నిలబెట్టుకోలేక పోయాడన్నారు. అందుకు నిరసనగా దేశవ్యాప్త సమ్మెను విజయవంతానికి సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. కార్యక్రమంలో అఖిల భారత యువజన సమైక్య జిల్లా అధ్యక్షులు మారేడు శివశంకర్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశమల్ల శివకృష్ణ, చిన్నపా గ శ్రీనివాసులు, వాడాల బాలపీరు, ఆంజనేయులు, పాల్గొన్నారు.



బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బైక్ ర్యాలీని...

కొల్లాపూర్ : కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు వైఫల్యాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త జరిగే గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని కొల్లాపూర్ మండలంలోని రాజు గారి బంగ్లా నుండి బైక్ ర్యాలీనీ సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి.శివవర్మ జెండా ఊపి ప్రారంభించారు. ఈ యాత్ర రామాపురం బోయలపల్లె, చింతలపల్లి, ఎనమెట్ల, సింగోటం, అంకిరాయిపల్లి, కుడికిళ్ల, నార్లాపూర్, ఏల్లూరు తదితర గ్రామాలలో ప్రజలకు కరపత్రాలు పంచి కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తెలియజేస్తూ ప్రజలందరూ గ్రామీణ బంద్‌కు సంపూర్ణ సహకారం అందించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారానికి వచ్చి పదేండ్లు పూర్తయింది. అయినా రైతాంగ కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేదు భారత్ వెలిగిపోతుందన్నారు. నిరుద్యోగం గత 50ఏండ్ల గరిష్ట స్థాయికి చేరిందన్నారు. జనధన్ ఖాతా ఉన్న ప్రతి పేదవాడి అకౌంట్లో రూ.15 లక్షలు జమ చేస్తామని ఇచ్చిన మాట మర్చిపోయారన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలు మతతత్వ ధోరణులకు నిరసనగా దేశవ్యాప్త గ్రామీణ బంద్‌లో రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, పేద ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ఎండి.సలీం తారాసింగ్, రామకృష్ణ, విజయ్, నరసింహ, రాజేష్, శ్రీనివాస్, కురుమయ్య, రాజు, సత్తిరెడ్డి, సాయిరాం ఉన్నారు.

రైతులకు న్యాయం చేస్తాం : ఎమ్మెల్యే వంశీ

- మార్కెట్ యార్డ్‌లో రైతులకు మధ్యాహ్నం భోజనం
- ఔటాన్ ప్రకారం ధర చెల్లించాలి

నవతెలంగాణ-అచ్చంపేట

వేరుశనగ పంట విక్రయించడానికి వచ్చిన రైతులకు మార్కెట్ యార్డ్ ఆవరణలో భోజనం ఏర్పాటు చేస్తామని, రైతులందరికీ గిట్టుబాటు ధర కల్పించి ఆదుకుంటామని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. గురువారం సాయంత్రం మార్కెట్ యార్డ్‌లో సందర్శించారు. రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఒకే సమయంలో పెద్ద సంఖ్యలో రావడం వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రైతుల అభిప్రాయం మేరకు ఔటాన్ తీసిన తర్వాత గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు. 15 రోజుల లోపు రైతులకు డబ్బులు అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఒక క్వింటాలు పలుకు రూ.15వేలు కొనుగోలు చేసి వ్యవసాయం చేస్తే గిట్టుబాటు ధర కల్పించకపోవడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఎమ్మెల్యేతో మొరపెట్టుకున్నారు. కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, కాశన్న యాదవ్, రాజేందర్ అడ్వకేట్, తదితరులు ఉన్నారు.



ఉపాధి హామీ కూలీలకు రోజుకు 600 చెల్లించాలి



నవతెలంగాణ-తాడూర్

గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు రోజుకు రూ.600 చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కావలి కాశన్న , బీఎంపీ పార్లమెంట్ ఇన్చార్జి గడ్డం విజయ్ అన్నారు. గురువారం తాడూరు మండల ఇంద్రకల్ గ్రామం శివారులో ఉపాధి కూలీలనుతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం రూ.2లక్షల కోట్ల నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖనిజనాలను 200 కల్పించాలని పని ప్రదేశాలలో మంచినీటి సౌకర్యం, అయోడిన్, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ వాటిలో ఉంచాలన్నారు. పనిచేసే ప్రదేశాలలో నేటికీ మండల పరిధిలోని ఎక్కడ కూడా టెంట్లు వేయకుండా ఫస్ట్ ఎయిడ్ బాక్సులు ఎక్కడ లేవన్నారు. ఉన్న డేట్ అయిపోయిన మందులు అందుబాటులో ఉంచారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బడుగు బలహీనవర్గాలు ఎంతో కొంత మంది ఉపాధి కోసం ఏర్పాటు చేసిన ఉపాధి జాతీయ పథకం మూడు నెలల నుంచి బిల్లులు రాక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, డబ్బులు రాకుంటే వాళ్ళ కుటుంబం గడవడం కష్టమవుతుందన్నారు. ఎండా కాలం సమీపిస్తున్న తరుణంలో టెంట్లు మంచిది సౌకర్యం తప్పక కల్పించాలన్నారు. లేనియెడల ఉపాధి కూలీలతో మండల వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకటస్వామి, ఉపాధి కూలీలు బంగారమ్మ, చిరంజీవి, పరశురాములు, తదితరులు ఉన్నారు.

శ్రీనివాస పద్మావతి జూనియర్ కళాశాల సమస్యపై మంత్రి స్పందించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం.తారా సింగ్

నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ పట్టణ కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.తారాసింగ్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఉన్న శ్రీనివాస పద్మావతి ప్రైవేట్ జూనియర్ కళాశాలలో పర్యావరణం పరీక్ష పేరుతో ప్రతి విద్యార్థి దగ్గర వేయి రూపాయలు వసూలు చేసుకుని లక్షల రూపాయల దోపిడీకి పాల్పడిన యజమాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కాలేజీ గుర్తింపును రద్దు చేయాలని స్కాలర్షిప్ పేరుతో కాలేజీలో అడ్మిషన్ చేసుకొని అడ్మిషన్ అయిన తర్వాత విద్యార్థులకు భయభ్రాంతులకు గురిచేసి మీరు డబ్బులు ఇవ్వకుంటే మీకు పర్యావరణ పరీక్షలో ఫెయిల్ చేస్తా మీ జీవితం నాశనం అయితది అని భయభ్రాంతులకు గురిచేసి వెయ్యి రూపాయలు వసూలు చేసుకోవడం జరిగింది. ప్రతి సంవత్సరం కూడా ఇలాగే డబ్బులు వసూలు చేస్తున్నారు కాలేజీ అడ్మిషన్ ఫీజు పేరుతో ప్రతి విద్యార్థి దగ్గర రెండు వేల రూపాయలు వసూలు చేశారు. కావున తక్షణమే జిల్లా అధికారులు కాలేజీ సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వాళ్ళ డబ్బులు వాళ్ళకు అప్పజెప్పించి కాలేజీ గుర్తింపును రద్దు చేయాలని వారు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీనివాస పద్మావతి జూనియర్ కళాశాలలో జరిగిన సమస్య మీద జిల్లా మంత్రి స్పందించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కార్తీక్, రామకృష్ణ, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



16 నుంచి జాతీయ అంతర్ జిల్లాల జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు

- మీట్-2024కు పయనమైన కందనూలు క్రీడాకారులు

నవ తెలంగాణ-కందనూలు

ఈనెల 16 నుంచి 18 వరకు మూడు రోజుల పాటు గుజరాత్ రాజధాని అహ్మదాబాద్ సిటీలోని నవరంగ్ పురాలో గుజరాత్ యూనివర్సిటీలో జరగబోయే 19వ జాతీయ అంతర్ జిల్లాల జూనియర్ అథ్లెటిక్స్ మీట్-2024 కొరకై గత సంవత్సరం డిసెంబర్ 17న కల్వకుర్తిలోని సీబీఎం కళాశాల మైదానంలో నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ సెలక్షన్స్ ద్వారా 13మంది అథ్లెట్లను నేరుగా జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులు జాతీయస్థాయి పోటీలకు పయనమైనట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.విజేందర్ యాదవ్ స్పోర్ట్స్ కిట్, స్పోర్ట్స్ బ్యాగ్‌ను స్పాన్సర్ చేశారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎం.విజేందర్ యాదవ్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో ఉత్తమ ప్రదర్శన చేసి పతకాలు సాధించడం ద్వారా తమ తమ కలలను సాకారం చేసుకోవాలని ఆకాంక్షించారు. అలాగే జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు మాట్లాడుతూ జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధించడం ద్వారా పొందే మెరిట్ సర్టిఫికెట్లు స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్లకు దోహదపడతాయని తద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు పొందే అవకాశం సులభతరం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజేందర్ యాదవ్, డాక్టర్ సోలపోగుల స్వాములు, పరశురాముడు, లక్ష్మి, బిక్షపతి, సురేష్ లు పాల్గొన్నారు.

జాతీయస్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపికైన క్రీడాకారులు వీరే..

ఎ.దివిష, కెతావత్ ధనలక్ష్మి బాయి, జె.గంగోత్రి, ఆర్.కీర్తన, బి.మధుప్రియ, కె.స్రవంతి, సి.అభిలాష్ తేజ, బి.భానుప్రసాద్, డి.సంతోష్‌కుమార్, కె.ఉదయ్ కిరణ్, ఎల్.శివశంకర్, కె.రిషివర్ధన్ జిల్లా నుంచి గుజరాత్ రాష్ట్రంలో జరగబోయే జాతీయ జూనియర్ అథ్లెటిక్స్ మీట్‌కు క్రీడాకారులు ఎంపికవడం పట్ల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.విజేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు, వైస్ ప్రెసిడెంట్లు లావణ్య రెడ్డి, లక్ష్మి, బిక్షపతి, కోశాధికారి విజయ్ కుమార్, సంయుక్త కార్యదర్శులు పరశురాం, అంజయ్య, కొర్ర రాములు, సభ్యులు శివకుమార్, శ్రీకాంత్, శేఖర్, హైమావతి, విష్ణులతో పాటు క్రీడాకారుల తల్లిదండ్రులు, మాజీ క్రీడాకారులు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.



జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా గాయత్రి

నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా నూతన మద్య నిషేధం, ఆబ్కారీ అధికారిగా డి.గాయత్రి గురువారం బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్‌ని మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. అనంతరం ఆమె కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. గాయత్రి ఇంతవరకు వికారాబాద్ జిల్లా మద్యనిషేధం, ఆబ్కారీ అధికారిగా బాధ్యతలు నిర్వహించారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో పనిచేసిన జిల్లా మద్యనిషేధం, ఆబ్కారీ శాఖ అధికారి షేక్ ఫయాజుద్దీన్ మల్కాజ్గిరి మేడ్చల్ జిల్లాకు బదిలీపై వెళ్లారు. నాగర్‌కర్నూల్ మున్సిపల్ నూతన కమిషనర్ సరేష్‌బాబు గురువారం కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛన్ని అందజేశారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట-గద్వాల్
శుక్రవారం | ఫిబ్రవరి 16, 2024 | www.navatelangana.com

సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టరాదు : ఎస్పీ

నవ తెలంగాణ - నారాయణపేట టౌన్



నారాయణపేట జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారాలు, ఇతరుల మనో భావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ యోగేష్ గౌతమ్ హెచ్చరించారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. కుల, మత, ప్రాంతీయం గాను ప్రజల భద్రతకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాధ్యమాలలో పోస్ట్ చేసిన చట్టప్రకారం తీవ్రమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.సామాజిక మాధ్యమాలు అయిన ఫేస్ బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గానికి కించపరిచే విధంగా పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడుతాయని ఎస్పీ తెలిపారు. సామాజిక మాధ్యమాలను మంచి పనులకు ఉపయోగించాలే తప్ప వేరే రకంగా వినియోగించే వాళ్లపైన ప్రత్యేకంగ నిఘా వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు.జిల్లాలో ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడే వారిని అనుక్షణం పోలీసులు గమనిస్తూ ఉండాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. కావున ఈ తరహా నేరలకు పాల్పడే వారిని వెంటనే పట్టుకొని అట్టి వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. పోలీసులు నిరంతరం 24/7 పరిశీలిస్తుంటారని తెలిపారు. సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు చేసిన, ఫార్వర్డ్ చేసిన జాగ్రత్తగా గమనించి చేయాలని ఎస్పీ సూచించారు.

మానవ హక్కుల కోసం మరో పోరాటం

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ వెంకటస్వామి



నవతెలంగాణ - ఉండవల్లి

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై తమ హక్కుల కోసం మరో పోరాటం సిద్ధం చేయాలని, శుక్రవారం జరిగే సమ్మె పోరాటంలో అందరు భాగస్వాములై సమ్మెను జయప్రదం చేయాలని సిఐటి జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి అన్నారు. గురువారం ఉండవెల్లి మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కార్మికుల హక్కులను కాలరాస్తున్నయని అలిచివేతకు గురవుతూ కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేయడంలో ప్రభుత్వాలు నడుస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తపరిచారు. వెంటనే నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేయాలన్నారు. కనీస వేతనాలు 26,000 నిర్ణయించి. అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా నాయకులు సింగరాజు మద్దిలేటి, సీఐటీయూ మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు ,ప్రజా నాట్యం మండల జిల్లా అధ్యక్షులు అలియా అక్బర్, ఆటో డ్రైవర్ సీనియర్ నాయకులు శ్రీనివాసరావు, రాముడు, పెద్దాయ హమాలీ యూనియన్ నాయకులు శ్రీను, వెంకట్రాముడు, తదితరులు పాల్గొన్నారు.

నూతన అధికారులకు ఘన సన్మానం



నవ తెలంగాణ - ఊట్కూర్

మండలం కు నూతన అధికారులుగా వచ్చిన తహసీల్దార్ ఎంపీడీవోకు మండల కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో స్వాగతం పలుకుతూ శాలమలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మణెమ్మ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి ఊట్కూర్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగం, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎల్కోటి లక్ష్మి కాంత్ రెడ్డి ,మోహన్ రెడ్డి ,చందాపురం రవికుమార్ ,మల్లేపల్లి అశోక్ ,ఓబ్లాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేష్ గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు అర్ఫత్ తదితరులు పాల్గొన్నారు.

పలు వివాహ వేడుకల్లో రంజిత్ కుమార్



నవతెలంగాణ - ధరూర్

గద్వాల్ నియోజకవర్గంలో ధరూర్ మండలంలో లోపలు వివాహ కార్యక్రమాలకు హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలియజేసిన, నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గోంగళ్ళ రంజిత్ కుమార్ హజరైయ్యారు. కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు, శ్రీనివాస్ యాదవ్,ప్రేమ్ రాజ్,దొడ్డన్న, అంజి,మునెప్ప,రాము, వెంకటేష్,దయాకర్, నరసింహులు,జమ్మన్న, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబ సభ్యులను పరామర్శ



నవతెలంగాణ - గట్టు

మండలం పరిధిలోని తుమ్మలచెరువు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త అంపయ్య కుమారుడు మల్లికార్జున్ మృతి చెందారు..ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి వారి ఆయన పార్థివ దేహానికి సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారికి ఎమ్మెల్యే సతీమణి ఆర్థిక సహాయం అందజేశారు. ఎమ్మెల్యే సతీమణి వెంటనే గట్టు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి, నాయకులు బజారి, భాస్కర్, గట్టు మండల పార్టీ యూత్ అధ్యక్షుడు సంతోష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న గద్వాల ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి

నవతెలంగాణ - ధరూర్



గద్వాల నియోజకవర్గం లోని ధరూర్ , మండల పరిధిలోని వివిధ గ్రామాల పలు వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించిన గద్వాల ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి అనంతరం గద్వాల జిల్లా కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో ధరూర్ మండల తిరుమల రెడ్డి మనవరాలు నామకరణ మహోత్సవం వేడుకలో పాల్గొని చిన్నారికి అక్షంతలు వేసి ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి, మాజీ సర్పంచులు మాజీద్, సుజాత, బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీరాములు, బజారి, రాము, భాస్కర్, యూత్ అధ్యక్షుడు సంతోష్ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేడు గ్రామీణ భారత్ బంద్ విజయవంతం చేయండి

- బిజ్వార్‌లో బైక్ ర్యాలీ
- పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు సలీం
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్



నవ తెలంగాణ - నారాయణపేట టౌన్

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నేడు జరుగు గ్రామీణ బంద్ కు పి వై ఎల్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని జిల్ల ఉపాధ్యక్షులు సలీం అన్నారు. నారాయణపేట జిల్లా కార్యాలయంలో ఈ సందర్భంగా సలీం మాట్లాడుతు గత పది సంవత్సరాలుగా కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం దేశంలో అనుసరిస్తున్న ఆర్థిక, మతతత్వ విధానాల ఫలితంగా ప్రజల జీవనాదాయం పడిపోయి పేదల సంఖ్య పెరిగి పోయిందని అన్నారు. ఆక్స్ఫాం నివేదిక ప్రకారం దేశంలో 80 కోట్ల మంది దారిద్ర్యరేఖకు దిగువన మగ్గిపోతున్నారని 2024 ఏప్రిల్ లో రాబోతున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర మోడీ ప్రభుత్వం తిరిగి ప్రజలను మోసం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు.బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా నేడు గ్రామీణ భారత్ బంద్ సమ్మెను ప్రజలు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఊట్కూర్ ;దేశవ్యాప్తంగా రైతు కార్మిక సంఘాలు డిమాండ్ల సాధన కోసం సార్వత్రిక సమ్మె కు పిలుపునిచ్చాయి ఈ సందర్భంగా మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో గురువారం సీపీఐ ఎంఎల్ మాస్ లైన్, అఖిల భారత ప్రగతిశీల రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు గ్రామీణభారత్ బంద్ విజయవంతం చేయాలని బైక్ ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో వీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు.





కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు సిద్ధు, అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా నాయకులు వెంకట్ రెడ్డి పోర్ల నరసింహులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు మల్లేష్, గోవర్ధన్ రెడ్డి , చెన్నప్ప తిరుపతి, టీ కథలప్ప బాలప్ప డోలిమ అంజి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

క్రిష్ణ;నేడు భారత వ్యాప్తంగా అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం అధ్వర్యంలో జరిగే గ్రామీణ భారత్ బంద్ ను విజయవంతం చేయాలని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆనంద్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, ఆంజనేయులు, మల్లికార్జున్, వెంకటేష్, రామారావు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు

ధన్వాడ;కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తూ రైతు కార్మికుల ప్రజల వ్యతిరేకంగా విధానాలు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న జరుగు గ్రామీణ బంధు సమ్మె జయప్రదం చేయాలని పాత పల్లి గ్రామంలో సిపిఐ ఎంఎల్ ప్రజా పంత డివిజన్ నాయకులు జి కృష్ణయ్య మాట్లాడుతూ గత సంవత్సరము నుండి ఢిల్లీలో కొట్లాడుతున్న రైతులకు స్వామినాథ కమిటీ సిఫారస్ ప్రకారంగా రైతులకు పెట్టిన పెట్టుబడి 50 శాతం కల్పించే మద్దతు ధర గ్యారెంటీ ఇస్తే చట్టం చేయాలి కేంద్రము హుమ్స్ శాఖ సహాయ మంత్రి హజయ్ మిశ్రాన్ ను మంత్రివర్గం నుండి తొలగించి ఆయనపై చర్య తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న టీరప్ప గ్రామ కార్యదర్శి నర్సింలు వై రాజు రాములు ఆందిరి ఎల్లప్ప బీరప్ప తిమయ్య తదితరులు పాల్గొన్నారు

నారాయణపేట టౌన్ ;గ్రామీణ బంద్ విజయవంతం చేద్దాం అని తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శిగోపాల్ పిలుపునిచ్చారు. నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం ఉడ్మలగిద్ద గ్రామంలో గ్రామీణభారత్ బంద్ కు మద్దత్తుగా గ్రామ వీధుల గుండా గురువారం ఎస్ కె ఎం ఆద్వర్యంలో ట్రాక్టర్, ఆటోర్యాలి నిర్వహించారు. అనంతరం సీపీఎం నాయకులు హన్మంతు అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ మాట్లాడుతు నరేంద్ర మోది కార్మిక, రైతు



వ్యతిరేక విధానాలు నిరసిస్తూ నేడు జరుగు గ్రామీణ బంద్ లో రైతులు కార్మికులు పాల్గొనాలని అన్నారు . కార్యక్రమంలో సి పి యం గ్రామ కార్యదర్శి ప్రకాష్, భీంశప్ప, మల్లేష్, హన్మంతు, కాశప్ప, నర్సింహ, మదర్ సాబ్, దరికింది గోపాల్, ఎస్ఎఫ్ఐ నాయకులు తరుణ్, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు తాయప్ప, మధు , తదితరుల తో పాటు కూలీలు, రైతులు పాల్గొన్నారు.

అలంపూర్ ;నేడు దేశవ్యాప్తంగా నిర్వహించనున్న సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జీకే ఈదన్న పిలుపునిచ్చారు. గురువారం మనపురం మండల పరిధిలోని లింగనవాయి గ్రామంలో రైతులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్పొరేట్ శక్తుల కోసం తీసుకువచ్చిన మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని, దేశవ్యాప్తంగా ఉన్న రైతాంగాన్ని కాపాడాలని, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఎస్ కేయం సంయుక్త కిసాన్ మోక్ష ఆధ్వర్యంలో జరిగే నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని పొగాకు కంపెనీలు జీపిఐ, జార్జ్ ఫిలిప్స్ ఇండియన్ లిమిటెడ్, అలయన్స్ తదితర కంపెనీ ప్రతినిధులకు నోటీసు అందిస్తూ స్వచ్ఛందంగా మద్దతు ఇవ్వాలని కోరారు. జీపిఐ ప్రతినిధి సురేంద్ర వర్మ కు నోటీస అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అలీ అక్బర్, రైతు సంఘం నాయకులు బీసన్న, రైతులు తిప్పన్న, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



పరిశుభ్రత ,ఉపాధి పనులపై దృష్టి కేంద్రీకరించా

- అభివృద్ధి అధికారి అబ్దుల్ జబర

నవ తెలంగాణ ఉండవెల్లి

మండలంలోని అన్ని గ్రామాల్లో పరిశుభ్రత కులిలకు ఉపాధి పనులు కల్పించాలని ఉండవెల్లి మండల అభివృద్ధి అధికారి అబ్దుల్ జాబార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. గ్రామంలోని జాబు కార్డులు కలిగిన ప్రతి కూలీలకు ఉపాధి పనులు కల్పించాలని వారు తెలిపారు. గ్రామాల నుంచి ఫిర్యాదు రాకుండా చూసుకోవాలని ఫిర్యాదులు వచ్చినట్లయితే సమ్మెతాధికారిపై చర్యలు



తీసుకుంటారని వారు హెచ్చరించారు. ఎలాంటి నిర్లక్ష్యపు ధోరణి అవలంబించకుండా చర్యలు తీసుకోవాలని వాడు కోరారు. గ్రామాల్లోని పనులు ప్రణాళిక రూపొందించుకొని కూలీలందరికి సరిపోయే విధంగా పనులు ప్రణాళిక రూపొందించాలని అమలు చేయాలని కోరారు.

ఘనంగా సన్మానించిన

నూతన ఎంపీడీవో బాధ్యతల స్వీకరణలో.....

ఉండవల్లి మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా మండల అభివృద్ధి అధికారిగా అబ్దుల్ జబ్బార్ పదవి బాధ్యతలు స్వీకరించడంతో మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు. గురువారం నాడు బాధ్యతలు చేపట్టిన అనంతరం. పంచాయతీ కార్యదర్శులు ఉపాధి సిబ్బంది సన్మానించి సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి పద్మావతమ్మ ,ఏపీఓ విజయ శంకర్ టెక్నికల్ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అక్షరాస్యతపై విద్యార్థులకు అవగాహన సదస్సు

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

నాబార్డ్ సౌజన్యంతో జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు పదవ తరగతి విద్యార్థులకు జాజపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఆర్థిక అక్షరాస్యత మరియు డిజిటల్ లావాదేవీలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో



డిసిసిబి మేనేజర్ నియాజ్ మాట్లాడుతూ విద్యార్థులకు బ్యాంకింగ్ ట్రాన్ జక్షన్ ఎస్బి అకౌంట్, ఇంటర్నెట్ బ్యాంకింగ్, డి డి చలాన్, ఎన్ ఈ ఎఫ్ టి /ఆర్ టి జి ఎస్, జీరో అకౌంట్, లాకర్, కేవైసీ ల పై విద్యార్థులకు వివరంగా తెలిపారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ చంద్రశేఖర్, మహేందర్, పాఠశాల ప్రధానో పాధ్యా యులు బిజి కనకప్ప ,హెచ్ భాను ప్రకాష్, విజయ్ , ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు మెటీరియల్ కరువు

- పార గడ్డపారు లేక ఉపాధి కూలీలకు హాజరుకాని కూలీలు.
- పట్టించుకొని పాలకులు

నవతెలంగాణ- ఉండవల్లి

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేసే కూలీలకు గడ్డపారలు. పారలు ఫస్ట్ ఎయిడ్ బాక్స్ టెంట్లు నీటి వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. నేడు ఉపాధి పనులు కంపచెట్లను తొలగించి పనుల్లో కూలీలు చేస్తున్న వస్తు సామాగ్రి లేకపోవడం వలన కూలి పనులకు హాజరు గాని దుస్థితి ఏర్పడింది. ఉండవెల్లి మండల పరిధిలోని బైరాపురం గ్రామంలోని దుస్థితి. గ్రామంలో సుమారు 600 మందికి జాబు కార్డులో ఉన్న నమోదు చేసుకున్న కూలీలు 300 మంది ఉన్నట్లు రెగ్యులర్గా పనికొచ్చే కూలీలు 250 మంది ఉన్నట్లు పారలు గడ్డపర్రు లేక ముద్దులు తీసే పనికి 30 మంది కూలీలు మాత్రమే హాజరవుతున్నట్లు అయ్యన్న మద్దిలేటి కూలీలు తెలిపారు. ఎండాకాలంలో పనులు లేక కూలీలు ఉపాధి పనులకు రావడానికి సిద్ధంగా ఉన్న కంపచెట్లు ముద్దులు తీసే పనులకు వస్తు సామాగ్రి



లేనందువలన పనులకు పోలేకపోతున్నట్లు కూలీలు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధాలు స్పందించి వెంటనే కూలీలకు వస్తూ మెటీరియల్ అందజేయాలని డిమాండ్ చేశారు. గిట్టుబాటు కూలి ఇవ్వాలి. ఉపాధి పనులు చేసే కూలీలకు రోజుకు 400 రూపాయలు గిట్టుబాటు కూలి పడే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కూలీలు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం చేస్తున్న పనులకు 200 లోపే కూలి పడుతుందని దీంతో కుటుంబాలు గొడవగా పిల్లలు చదివించుకోలేక ఉపాధి పనులకు కూలి పనులకు పంపుతున్నట్లు కూలీలు ఆవేదన వ్యక్తపరిచారు. కూలి పనులు చేసిన సకాలంలో డబ్బులు రాక కుటుంబాలు ఇబ్బందులతో ఎదుర్కొంటున్నట్లు వారు తెలిపారు. ఇంటి దగ్గరే వాటర్ బాటిల్ తీసుకొని ఎండలో పని చేసుకుంటున్నామని. సేదపు తీసుకోవడానికి టెంట్లు కూడా లేవని మండుటెండలో పనిచేస్తూ అనారోగ్య పాలవుతున్నట్లు వారు తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్ ని ఏర్పాటు చేయాలి. బైరాపురం గ్రామంలోని ఉపాధి ఉపాధి కూలీలకు పనులు చేయించేందుకు పిల్ల స్టంట్ ఏర్పాటు చేయాలని కూలీల డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటివరకు సీని యర్ మేటితో పనులు చేయించారని. సకాలంలో పనులు లేక మాస్టర్ నమోదు గాక అసౌకర్యాల మధ్యన సమస్య ఎదుర్కొంట్లు పనులు చేసినట్లు కూలీలు వాపోయారు గ్రామంలోని కూలీలందరికీ పనులు కల్పించాలని కూలీలు డిమాండ్ చేస్తున్నారు అందుకు ప్రత్యేక అధికారి పిల్ల స్టంట్ ని ఏర్పాటు చేసి కూలీలకు న్యాయం చేయాలని కోరారు. ఉపాధిలో రైతు పనులు చేయాలి.

ఇప్పటివరకు రైతు పనులు ప్రారంభించలేదు

లెవలింగు రాళ్ల కట్టడం మట్టి నింపడం కంతులు కట్టుకోవడం చెరువు కుంటలు తదితర వంటి పనులు చేయాలని. తెలిపారు. ఉపాధి పథకం ద్వారా ప్రతి రైతుకు ఉపాధి పనులు జరిగేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో కూలీలకు పనులు దొరకక ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి ఏర్పడుతుంది.

రైతులు, సత్యనారాయణ, మద్దిలేటి

గ్రామ అభివృద్ధికి కృషి

బైరాపురం గ్రామంలో ఇప్పటివరకు కంపచెట్లు చేసే పనులు నడుస్తున్నాయని. అవి పూర్తయిన వెంటనే రైతు పనులు కొనసాగిస్తాన్నాం. గ్రామ అభివృద్ధి కోసం కూడా ప్రభుత్వం నుంచి అన్ని సహాయక చర్యలతో భాగంగా కంపచెట్లను తొలగించి పనులు చేస్తున్నాం. చాలామంది కూలీలకు గడ్డపారలు. పారలు లేనందువలన పనులు చేయడానికి రాలేదు.

విజయ నాయక్ ,ఏపీఓ

ప్రమాదవశాత్తుతో కిందపడి మృతి

నవతెలంగాణ -గట్టు

మండల పరిధిలోని తుమ్మలచెరువు గ్రామానికి చెందిన మల్లికార్జున్ 23 సంవత్సరాలు అనుస్పందనతో మృతి చెందాడు. గట్టు ఎస్సై రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం లిక్కర్ తాగి బుధవారం రాత్రి రోజులాగే పొలానికి వెళ్లాడు. ఆయన పొలంలోనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర విద్యుత్ దగ్గర ఉన్నాం దగ్గర ప్రమాదవశాత్తు కిందపడి అక్కడితో అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు.తల్లి సువర్ణమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పెర్కొన్నారు.

తపెట్లమొర్సు హైస్కూల్‌ను ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ - గట్టు



మండలం, తప్పెట్లమోర్సులో గురువారం పాఠశాలను జిల్లా పరిషత్ చైర్మన్ సరిత తిరుపతయ్య సందర్శించారు. అనంత విద్యార్థులతో మాట్లా డుతూ పాఠశాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మధ్యా హ్నం భోజనాన్ని కూడా తనిఖీ చేశారు. అనంతర వంట ఏజెన్సీ తో మాటా ్లడుతూ మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని వారు తెలిపారు. ఇక్కడ చదివే ప్రతి విద్యార్థి కూడా పేద విద్యార్థి వారికి మంచి భోజనం మినుప్రాకారంగా వడ్డెర బాధ్యత మీ పైనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గమ్మా నర్సింహులు , రంగస్వామి గౌడ్, దిలీప్, బాజరి గోవర్ధన్ గౌడ్, తెలుగు నాగేంద్ర , తెలుగు రామాంజనేయులు, పప్పు నర్సింహులు ,చిన్న బీమేష్, చిన్న నర్సింలు, రాముడు, గన్ను ఆంజనేయలు పాల్గొన్నారు.

పలు వివాహ వేడుకలల్లో కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ -ధరూర్

మండల పరిధిలో మర్లబీడు గ్రామంలోని డబ్బా నర్సింలు, కుర్వ గోవిందు,కుర్వ బొంగు ఆంజనేయులు , హరిజన్ మల్దకల్ కుమారుల వివాహ వేడుకలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల చంద్ర శేఖర్ రెడ్డి హాజరై నూతన దంపతులకు శుభా కాం క్షలు తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రోశన్న, గాళ్ల సురేష్ , కరెన్న,యూ.ఉరుకుందు,పద్మ రెడ్డి ,లడ్డు వీరేష్ ,కె.శాంతప్ప, బట్టి వీరప్ప, శ్రీరాములు, కుర్వ నర్సింలు, శివరాజు,చెన్నరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరిశుద్ధంలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి

- ప్రత్యేక అధికారి గణేష్ రెడ్డి

నవ తెలంగాణ - ఊట్కూర్



గ్రామానికి పరిశుద్ధంలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ప్రత్యేక అధికారి గణేష్ రెడ్డి అన్నారు గురువారం మండల పరిధిలోని చిన్న పొర్ల గ్రామంలో ప్రత్యేక పరిశుద్ధ కార్యక్రమంలో భాగంగా గ్రామ సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడ పడితే అక్కడ వెయ్యరాదని సూచించారు తమ ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు గ్రామంలోని ఏడవ వార్డులో నెలకొన్న సమస్యను పరిష్కరించడానికి కృషి చేయడం జరుగుతుందన్నారు గ్రామంలో ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను గుర్తించి తమ పరిధిలో ఉన్న వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. తమ పరిధిలో ని సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి గ్రామస్తులు తీసుకుని వచ్చారు. నూతన గ్రామ పంచాయతీ కార్యదర్శి లోకేష్ ప్రజలకు పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులు చేయడానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి. లోకేష్ వైద్యశాఖ ఏఎన్ఎం దేవిక దేవి అంగన్వాడీ టీచర్స్ అరుణ, సుజాత. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు